గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్‌కు సన్మానం

గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ.రాజమౌళిని సన్మానిస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన వంటేరు ప్రతాప్‌రెడ్డి

దుబ్బాక మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



చేర్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అంకుగరి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అభ్యంతరాల వెల్లువ

- ఆ రెండు గ్రామాలు.. అసలు ఎటు వైపు
- ప్రభుత్వ తీరుపై భగ్గుమన్న అర్జున్‌పట్ల, కమలాయపల్లి గ్రామస్తులు
- ఎంపీటీసీల స్థానాలపై మండిపాటు

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న అర్జున్‌పట్ల, కమలాయపల్లి గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి31: మద్దూరు మండల కేంద్రానికి సుమారు 40కిలో మీటర్ల దూరంలో ఉన్న అర్జున్ పట్ల, కమలాయపల్లి గ్రామాల ప్రజలు తమను దగ్గరలో ఉన్న చేర్యాల మండలంలో కలపాలని డిమాండ్ చేస్తూ ఏండ్ల తర బడి పోరాటాలు చేశారు. రెండు గ్రామాల ప్రజల అభీష్టం మేరకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2020 డిసెంబర్17న ఆ రెండు గ్రామాలను చేర్యాల మండలంలో విలీనం చేసింది. ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రస్తుతం చేర్యాల మండలం నుంచి రెవెన్యూ, వ్యవసాయ, విద్యాశాఖ సేవలను మాత్రం పొందు తున్నారు. మిగతా శాఖల పనుల కోసం ఇప్పటికీ మద్దూరు మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పూర్తి స్థాయిలో చేర్యాల మండలంలో విలీనమవుతామని ఆశించిన ఆ రెండు గ్రామాల ప్రజలకు ప్రభుత్వ తీరు వల్ల నిరాశే మిగిలింది. ప్రభుత్వం ప్రద ర్శించిన ఎంపీటీసీ స్థానాల ముసాయిదాలో అర్జున్‌పట్ల, కమ లాయపల్లి గ్రామాలు మద్దూరు మండల పరిషత్‌లోనే కొనసా గించడంపై గ్రామస్తులు మండిపడ్డారు. వెంటనే తమ గ్రామా లను చేర్యాల మండల పరిషత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. తమను మద్దూరులోనే కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్ని కలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

పలు గ్రామాల నుంచి అభ్యంతరాలు..

ఎంపీటీసీ స్థానాల ముసాయిదా జాబితాను అధికారులు ప్రదర్శించడంతో జాబితాపై మద్దూరు, ధూళిమిట్ట మండలా లోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తెలి యజేస్తూ శుక్రవారం ఎంపీడీవోకు వినతి పత్రాలు అందజే శారు. ప్రధానంగా మద్దూరు గాగిళ్లాపూర్, లద్నూర్, రేబర్తి ఎంపీటీసీ స్థానాలను ఇతర గ్రామాలతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా కొనసాగించాలని, వల్లంపట్లకు నూతనంగా ఎంపీ టీసీ స్థానాన్ని కేటాయించాలని, ధూళిమిట్ట మండలంలోని కూటిగల్, రెడ్యానాయక్ తండాలను కలిపి ప్రత్యేకంగా ఎంపీ టీసీ స్థానాన్ని కేటాయించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎంపీ డీవో రామ్మోహన్‌కు వినతి పత్రాలు అందజేశారు.

అక్బర్‌పేట-భూంపల్లి ఎంపీడీవోగా జైపాల్‌రెడ్డి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 31 : అక్బర్‌పేట-భూంపల్లి ఎంపీడీవోగా మోర్స్ జైపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మండలంలోని ప్రజలు నేరుగా ఎంపీడీవో కార్యాలయానికి రావాలని సూచించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవచేస్తానని పేర్కొన్నారు.

అక్బర్‌పేట-భూంపలి తహసీల్దార్‌గా మల్లికార్జున్‌రెడ్డి

అక్బర్‌పేట-భూంపల్లి మండల తహసీల్దార్‌గా మల్లికార్జున్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నా రు. రెవెన్యూ సిబ్బంది విధుల పట్ల అలస త్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

జడ్పీ సీఈవోకు వినతి

జడ్పీ సీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఆయా గ్రామాల నాయకులు

చేర్యాల, జనవరి 31 : అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాలు మద్దూరు మండలం నుంచి చేర్యాల మండలంలో మూడేండ్ల క్రితం విలీనం అయ్యాయని, కానీ ఎంపీడీవో పరిధి మాత్రం మద్దూరు నుంచి చేర్యాలకు మారలేదని వెంటనే మార్పు చేయాలని కోరుతూ రెండు గ్రామాల ముఖ్య నాయకు లు శుక్రవారం జడ్పీ సీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు గ్రామాలను కలిపి ఎంపీటీసీ స్థానం ఏర్పాటు చేయాలని కోరారు. చేర్యాలలో రెవెన్యూ గ్రామాలుగా కొనసాగుతున్న తాము ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లాలంటే 25 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉంటుందన్నారు. తమ గ్రామాల నుంచి మద్దూరు మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేదని తమకు 8కిలోమీటర్ల దూరంలో ఉన్న చేర్యాలలో తహసీల్ కార్యాలయం ఉందని, ఎంపీడీవో కార్యాలయం సైతం చేర్యాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరా రు. మాజీ సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, ఏఎంసీ డైరెక్టర్ కుమార్, శ్రీనివాస్, నాయకులు కొలుపుల మల్లేశ్, వజ్రోజు శంకరాచారి, బాబు నర్సింహులు, కృష్ణారెడ్డి, మంతపురి భూమయ్య, కొలుపుల యాదగిరి, పరశురాములు ఉన్నారు.

సీఎం ఇచ్చిన హామీ రెవెన్యూ డివిజన్‌కే గతి లేదు

బీఆర్‌ఎస్ నాయకుల మండిపాటు

చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చేర్యాల, జనవరి 31 : అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో జనగామలో సీఎం రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి 12 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు డివిజన్ ఏర్పాటు అంశానికి అతీగతి లేదని, పైగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు విమర్శలకు దిగడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు.శుక్రవారం పట్టణంలో జరిగిన సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడారు. బీఆర్‌ఎస్ సర్కారు అధికారంలో ఉన్న సమయంలో చేర్యాల అస్తిత్వం కాపాడేందుకు డివిజన్ మినహా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిందని, ప్రజల న్యాయమైన డిమాండ్‌ను సాధించేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అసెంబ్లీతో పాటు ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు.చేర్యాల అసెంబ్లీ నియోజకవర్గం కోల్పోవడానికి ప్రధాన కారణం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాత్రమేనని, నాడు ఎమ్మెల్యేగా ఉండి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో చేర్యాల మండల స్థాయికి పడిపోయిందన్నారు.చేర్యాలను చిన్నాభిన్నం చేసిన వ్యక్తిని కాంగ్రెస్ నాయకులు పొగడటం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకొని చేర్యాల రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని, చిల్లరమల్లర విమర్శలకు దిగి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తే సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.సమావేశంలో బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, వకులభరణం నర్సయ్యపంతులు, యాట యాదగిరి, కరుణాకర్, బండి సుదర్శన్, పచ్చిమడ్ల సిద్ధిరాములు బూరగోని తిరుపతిగౌడ్, కందుకూరి సిద్దిలింగం, యాట భిక్షపతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'పల్లా' కృషితో రోడ్ల నిర్మాణానికి నిధులు

చేర్యాల, జనవరి 31 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృషితో మండలంలోని రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్ తెలిపారు.శుక్రవారం పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కమలాయపల్లి నుంచి తాడూరు, చిట్యాల పీడబ్ల్యూడీ రోడ్డు బీటీ రెన్యువల్స్ కోసం ఎమ్మెల్యే రూ.8 కోట్ల,12లక్షలను మంజూరు చేయించినట్లు తెలిపారు. 9.70 కిలోమీటర్ల గ్రామీ ణ రోడ్డుకు మరమ్మతు చేసి డాంబర్ వేయనుండడంతో ఆయా గ్రామాల ప్రజలకు వసతి చేకూరనుందన్నారు.ఆయనతో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, నాయకులు ఎర్రోళ్ల యాదగిరి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి31: మద్దూరు మండల కేంద్రానికి చెందిన మహ్మద్ ముబీన్ హుస్సేన్ ఈ నెల 29న గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని, పిల్లల పైచదువులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, నాయకులు బొల్లు చంద్రమౌళి, భూర్గు నర్సింహులు, కంతారెడ్డి మధుసూదన్‌రెడ్డి, బోయిని మనోహర్, షరీపుల్‌హసన్, సిద్దిఖీ, ఎండీ షకీల్, ఫయాజుద్దీన్, మేక మల్లేశం, ఇట్టమైన కనకయ్య పాల్గొన్నారు.

గద్దర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

హుస్నాబాద్‌లో గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గజ్వేల్‌లో గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మల్లయోధుల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు

హుస్నాబాద్, జనవరి 31: గద్దర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ 77వ జయంతి సందర్భంగా జేఏసీ, పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ శివయ్య, జేఏసీ కోఆర్డినేటర్లు మేకల వీరన్నయాదవ్, సారయ్య, నాయకులు మల్లేశ్, కొమురయ్య, శ్రీకాంత్‌గౌడ్, కుమారస్వామి, వెన్న రాజు, కండె సుధాకర్, పచ్చిమట్ల రాధ, దండి లక్ష్మి, రమేశ్‌నాయక్, ఐలేశ్‌యాదవ్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల, జనవరి 31 : జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా గాయకుడు గద్దర్ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు రాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందశ్రీకాంత్, నాయకులు భాస్కర్, బుట్టి సాయి, మద్దూరు కనకయ్య, బుట్టి శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మురళీకృష్ణ

సిద్దిపేట టౌన్,జనవరి 31 : తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దిపేటకు చెందిన సింగోజు మురళీకృష్ణ నియమితులయ్యారు.ఈ మేరకు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయకుమార్ నుంచి శుక్రవారం మురళీకృష్ణ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువజనుల హక్కుల సాధనకు,సంక్షేమానికి తనవంతు పోరాటం చేస్తానన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 31 : పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త జమలాపురం రమేశ్ కుమార్తె ఎంగేజ్‌మెంట్ వీరభద్ర గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త పోలబోయిన శకరర్ కుమార్తె అక్షిత వివా హం పట్టణంలోని భద్రకాళి గార్డెన్స్‌లో జరిగింది.ఈ సందర్భంగా రెండు కార్యక్రమాలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బీఆర్‌ఎస్ టౌన్, మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, మల్లేశం, రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకులభరణం నర్సయ్యపంతులు, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గదరాజు యాదగిరి,బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, టౌన్ సెక్రటరీ బూరగోని తిరుపతిగౌడ్, సీనియర్ నాయకులు సుదర్శన్, చిన్నసతీశ్, మాజీ సర్పంచ్‌లు దుర్గయ్య, పర్వాటకం దుర్గారెడ్డి, యేనుగుల లక్ష్మీనర్సయ్య, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పర్వాటకం దుర్గారెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చేర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

చేర్యాల, జనవరి 31 : నిత్యం ప్రమాదం అంచున పనిచేసే భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కుర్రారం బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం పట్టణంలో భవన నిర్మాణ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి హైదరాబాద్‌లోని కార్మిక భవన్‌లో జరిగిన సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డుకు తెలంగాణ భవన నిర్మాణ కార్మికుడినే చైర్మన్‌గా నియమించాలని, సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దన్నారు. కార్మికుల కార్డు శాశ్వత కాలం పని చేయాలని, కార్మికశాఖకు మంత్రిని నియమించాలన్నారు.ప్రతి కార్మికుడికి 55 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తూ మరణించిన వారికి రూ.10లక్షల బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నిమ్మల కరుణాకర్, కోశాధికారి గంగపెల్లి నరేశ్, ఉపాధ్యక్షుడు జంగిలి కిష్టయ్య, సలహాదారులు రాళ్లబండి జలంధర్, ప్రజ్ఞాపురం నర్సింహులు, కంతుల నర్సయ్య, అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి31: ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మద్దూరు మండలంలోని రేబర్తిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల గ్రామానికి చెందిన నలుసాని రాజిరెడ్డి(45) కొన్నేండ్లుగా నరాలవ్యాధితో బాధపడుతున్నాడు. పలు దవాఖానలు తిరిగినప్పటికీ వ్యాధి నయం కాకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తుండగా రాజిరెడ్డి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో హుండీల లెక్కింపు

ఆలయంలో నగదు లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

చేర్యాల, జనవరి 31 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి హుండీలను శుక్రవారం ఆలయంలో లెక్కించారు.15 రోజుల్లో స్వామి వారి హుండీల ద్వారా రూ.58, 47,941ఆదాయం లభించింది.ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మి పర్యవేక్షణలో కొమురవెల్లి ఎస్సై రాజు బందోబస్తు మధ్య లెక్కింపులు జరిగాయి.ఆలయంలోని 24 హుండీలకు ఆలయ అర్చకులు,ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బంది, హైదరాబాద్, రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన శివరామకృష్ణ భవన మండలి సేవా సమితి సభ్యులు లెక్కింపులు జరిపారు. తాజా లెక్కింపులో రూ.58,47,941నగదుతో పాటు, 31 గ్రాముల మిశ్రమ బంగారం, 6కిలోల మిశ్రమ వెండి, 11క్వింటాళ్ల బియ్యం, 24నోట్లు ఇతర దేశాల కరెన్సీ లభించింది.ఈ సందర్భంగా ఆలయంలో ఈవో విలేకరులతో మాట్లాడుతూ ఆలయంలోని 24 హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక టీజీబీలో జమ చేశామన్నారు. ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్,ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, పాలక మండలి సభ్యులు,అర్చకులు,ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, తాత్కాలిక సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

హుస్నాబాద్, జనవరి 31: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న వారందరి పేర్లు చదివిన అధికారులు గ్రామ సభల్లో అయోమయానికి గురిచేశారని, అధికారులు తీరువల్ల అందరికీ ఇండ్లు వచ్చాయని భావిస్తున్నారన్నారు. మంజూరైన వారి పేర్లు ప్రకటించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇండ్లు ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న వారికి ఇండ్లు, రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలుస్తోందని, ఇండ్ల మంజూరులో అవకతవకలకు, అవినీతికి పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, మారెపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు

సిద్దిపేట టౌన్,జనవరి 31 : మతసామరస్యానికి ప్రతీకగా సిద్దిపేట ముర్షద్ గడ్డ దర్గా విరాజిల్లుతున్నదని ఆశ్రమ పీఠాధిపతి హకీం షరీఫ్ చిష్తీ అన్నారు.మూడు రోజుల పాటు జరిగిన ఉర్సే షరీఫ్ ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి.ఉర్సులో భాగంగా దర్గాలో ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు.అనంతరం ఆశ్రమంలో ఖవాలీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కథల పుస్తకం ఆవిష్కరణ

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయులు

చేర్యాల, జనవరి 31 : రిటైర్డు ఉపాధ్యాయుడు, బాలసాహితీవేత్త గరిపల్లి అశోక్ రాసిన 'గోటీలాట' పుస్తకాన్ని మండలంలోని కడవేర్గు ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సముదాయ సమావేశ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ పిల్లల కోసం రాసిన కథలు అద్భుతంగా ఉన్నాయని, ఇవి చదివి పిల్లలు ఆనందిస్తారన్నారు.అనంతరం నూతనంగా ఉద్యోగంలో చేరిన తెలుగు పండితులు ప్రభాకర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, కవితను సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు ధర్మారెడ్డికి ఉపాధ్యాయులు నివాళులర్పించారు.కార్యక్రమంలో నాగపురి హెచ్ఎం ఎలికట్టె అయిలయ్య, ఉపాధ్యాయులు కాంతికృష్ణ, శ్రీనివాస్, మంగళగిరి రామచంద్రమూర్తి, నవీన్, కరుణాకర్,శారద, రఘుపతిరెడ్డి, ఉప్పలయ్య, కవిత, రజిత, సీఆర్పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దేవీరవీందర్

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 31 : అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన కుకునూరుపల్లి మండలంలోని లకుడారం గ్రామానికి చెందిన పలువురు బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం రైతు బంధు సమితి రాష్ట్ర మాజీ సభ్యుడు దేవీ రవీందర్ అందజేశారు. రాచకొండ భిక్షపతి, కానుగుల కరుణాకర్, దేవి నర్సింహులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హుస్నాబాద్‌లో న్యాయవాదులతో కలిసి కరపత్రం ఆవిష్కరిస్తున్న రవీందర్

హుస్నాబాద్, జనవరి 31: ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి దేవునూరి రవీందర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టులో న్యాయవాదులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. నిరుద్యోగుల పక్షాన శాసన మండలిలో తన గొంతును వినిపిస్తానన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.10వేల జీవనభృతి ఇవ్వాలని, ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని చెప్పారు. అనంతరం న్యాయవాదులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. న్యాయవాదులు యాళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కన్నోజు రామకృష్ణ, దేవేందర్, అశోక్‌కుమార్, కిరణ్‌కుమార్, రఘువీర్, శ్రీనివాస్, విజ్జగిరి అజయ్, సంపత్, యాదయ్య, శ్రీదేవి, సంధ్యారాణి, తిరుపతి, అరుణ్, శ్రీశైలం పాల్గొన్నారు.

మిట్టపల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మిట్టపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌కు గురై దగ్ధమైన ఇల్లు

సిద్దిపేట అర్బన్, జనవరి 31 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని మిట్టపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బాకీ భిక్షపతికి చెందిన రేకుల ఇల్లు శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌కు గురై పూర్తిగా దగ్ధమైంది. వెంటనే స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో వచ్చి మంటలు ఆర్పివేశారు. నిరుపేద కుటుంబం కావడంతో బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

సిద్దిపేట టౌన్,జనవరి 31 : సిద్దిపేట ఆర్య వైశ్య భవనంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు పతాకాన్ని ఆవిష్కరించి అమ్మవారికి అభిషేకం,వాసవిమాత పారాయణం,కుంకుమార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కొమురవెల్లి అనిత,బాలకిషన్ సహకారంతో వేయి మందికి అన్నదానం చేశారు.కార్యక్రమంలో గంప శ్రీనివాస్,మాంకాల నవీన్‌కుమార్,గోపిశెటి శరభయ్య,ఐత బాలరాజేశం,ఐత రత్నాకర్,పుల్లూరి శివకుమార్,మురంశెట్టి కుమార్,పోశెట్టి శ్రీకాంత్,వీరేశం పాల్గొన్నారు.

'మల్లన్న' నిత్యాన్నదాన పథకానికి విరాళం

చేర్యాల, జనవరి 31 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ నగరంలోని మియాపూర్ ప్రాంతానికి చెందిన రిటైర్డు ఇంజినీర్ డి.కుమారస్వామి పద్మ దంపతులు రూ.1,00,116లను విరాళంగా శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.రామాంజనేయులు దాతల నుంచి విరాళం తీసుకుని రసీదు అందజేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి డోనర్ స్కీంలో త్వరలో ప్రారంభించే కాటేజీల నిర్మాణాలకు విరాళాలు అందజేయాలన్నారు.అన్నదాన పథకానికి విరాళం అందజేసిన కుమారస్వామిపద్మ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ధర్మకర్త జయప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

కొమురవెల్లిలో విరాళం అందజేస్తున్న కుమారస్వామిపద్మ దంపతులు

ఎమ్మార్పీఎస్ గురువన్నపే గ్రామకమిటీ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న రజనీకాంత్

కొమురవెల్లి, జనవరి 31 : మండలంలోని గురువన్నపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఓరుగంటి బాబు, ఉపాధ్యక్షులుగా మకిలి భిక్షపతి, దండు రమేశ్, ప్రధాన కార్యదర్శిగా మరాటి రవీందర్, మకిలీ సురేశ్, కోశాధికారిగా రావురూపుల మహేందర్, ఓరుగంటి రమేశ్, మకిలీ ఈశ్వర్, దండు రమేశ్‌ను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రజనీకాంత్, సహాయకార్యదర్శి నవీన్, నాయకులు ఏర్పుల మహేశ్, మకిలీ కనకయ్య, లింగంపల్లి సురేశ్ పాల్గొన్నారు.

పుల్లూరు బండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

సిద్దిపేట,జనవరి31: సిద్దిపేట మండలం పుల్లూరులోని పుల్లూరు బండ లక్ష్మీనరసింహస్వామి జాతరకు మూడో రోజు శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు దంపతులు సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని, కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు వారి ని సన్మానించారు. వారి వెంట కౌన్సిలర్లు మల్లికార్జున్, నాగరాజు రెడ్డి,దేవాలయ అర్చకులు కలకుంట్ల రంగా